ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.6 : కనిష్ఠం 20.4



కామారెడ్డి
జిల్లా వార్తలు
1
ఆదివారం 15 జూన్ 2025

బిచ్కుంద విద్యుత్ అధికారుల ఫోన్ నెంబర్ల మార్పు

బిచ్కుంద, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్లలో విధులు నిర్వహించే అధికారుల ఫోన్ నెంబర్లు మారినట్లు మండల విద్యుత్ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. నూతనంగా కేటాయించిన ఫోన్ నెంబర్లు బిచ్కుంద ఏడీఈ 87124 82053, బిచ్కుంద ఏఈ 87124 82018, లైన్ ఇన్స్‌పెక్టర్స్ 87124 82030, 87124 82017, బిచ్కుంద రూరల్ 87124 82021, సబ్ స్టేషన్ నెంబర్ 87124 82016, ఖత్‌గావ్ సబ్ స్టేషన్ 87124 82023, పుల్కల్ సబ్ స్టేషన్ 87124 82024, శాంతాపూర్ సబ్ స్టేషన్ 87124 82052 నెంబర్లకు కేటాయించారని తెలిపారు.

గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యమెందుకో?

- రామారెడ్డి మండల కేంద్రంలో గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణం చేపట్టేది ఎప్పుడో!?
- త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరిన ప్రజలు



3

భారీ వర్షాలు కురిసినా ప్రాజెక్టులోకి రాని నీరు

- 20 రోజులుగా వర్షాలు కురిసినా కౌలాస్ ప్రాజెక్టు లోకి చేరని నీరు
- ఏడూరి ప్రాజెక్టు నిండితేనే కౌలాస్‌లోకి నీటి చేరిక




3

నిరుపయోగంగా స్లాటర్ హౌస్

- ఏళ్ల తరబడి వృథాగా ఉన్న స్లాటర్ హౌస్, మాంసం దుకాణాల గదులు
- వినియోగంలోకి తేవాలని కోరుతున్న గ్రామస్థులు



3



స్థానిక పోరుపై..

ఉత్కంఠ!

- నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకోనున్న ప్రభుత్వం
- ముందు పంచాయతీ ఎన్నికలా !? పరిషత్ ఎన్నికలా?
- ఎన్నికలకు సిద్ధం కావాలంటూ పార్టీ శ్రేణులకు సంకేతాలు
- ఇప్పటికే ఎన్నికలకు ఏర్పాట్లు చేసిన జిల్లా అధికారులు
- మళ్లీ మొదలైన 'స్థానిక' సంస్థల హడావిడి

కామారెడ్డి, జూన్ 14(ఆంధ్రజ్యోతి):
స్థానిక సంస్థల ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంటుంది. ఏడాదిన్నర కాలంగా అప్పుడు ఇప్పుడని ఊరిస్తూ వస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందడుగు వేసినట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో ముందు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారా.. మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్తారా అనే విషయమై సందిగ్ధత నెలకొంటుంది. ఈ సందిగ్ధతకు నేడు తెరపడే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో ఆదివారం జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణకు తుది నిర్ణయం తీసుకునే అవకాశం కనపడుతోంది. బీసీ రిజర్వేషన్లపై ఎటూ నిర్ణయం తేలకపోవడంతో స్థానిక ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నప్పటికీ అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోతుండడంతో అభివృద్ధిపై ప్రభావం పడుతోంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి మొదలైంది.

ఎటూ తేలని రిజర్వేషన్లు

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్ట భద్రత తీసుకువచ్చినా కేంద్రం నుంచి మాత్రం ఆమోదం దొరకలేదు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం ఎటూ తేల్చలేకపోతోంది. సంవత్సరన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపడుతామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది అక్టోబరు, నవంబరులో కులగణన చేపట్టింది. రాష్ట్రంలో అత్యధికంగా బీసీ కులాలకు చెందిన వారే ఉన్నారని తేలింది. ఈ కులగణన వల్ల ఎన్నికలు ఆలస్యంఅయ్యాయి. అలాగే దీనిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్దత తీసుకువచ్చారు. రాష్ట్రంలో బీసీలకు విద్యా, ఉపాధి,రాజకీయాల పరంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి పంపించారు. దీనిపై కేంద్రప్రభుత్వం ఇంకా ఆమోదం తెలుపలేదు. జనాభా లెక్కలతో పాటు కులగణన చేస్తామని కేంద్రం ప్రకటించింది. చట్టపరంగా బీసీలకు ఇప్పట్లో 42 శాతం రిజర్వేషన్లు దక్కే అవకాశాలు కల్పించడం లేదు. అప్పటి వరకు ఎన్నికల నిర్వహణ ఆపితే ప్రభుత్వం పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఉన్నాయి. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఆదివారం జరగనున్న క్యాబినెట్ సమావేశంలో మంత్రులు కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

సిద్ధం కావాలంటూ పార్టీ శ్రేణులకు సంకేతాలు

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలనే సంకేతాలు అధికార పార్టీ తమ శ్రేణులకు ఇస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికార పార్టీలోని సంస్థాగత పదవులను భర్తీ చేస్తోంది. జూలైలో పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు

(మిగతా 4వ పేజీలో)

గవర్నర్ చేతుల మీదుగా బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్న కలెక్టర్



అవార్డు అందుకుంటున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ జిష్ణుదేవ్ శర్మ చేతుల మీదుగా బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డును శనివారం కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక కామారెడ్డి జిల్లాకు మాత్రమే ఈ అవార్డు రావడం గమనార్హం. గత సంవత్సరం నుంచి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన సేవలకు గాను ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ప్రభుత్వపరంగా నిర్వహించడం వల్ల ఈ ప్రత్యేక అవార్డు పొందారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ ఎం. రాజన్నతో కలిసి జిల్లా అధికారులు అందరితో రక్తదాన విషయంలో సమీక్ష జరిపేవారు. ప్రతీ జిల్లా అధికారులు వారి సిబ్బంది తప్పక రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని మోటివేట్ చేయడం మూలంగా ప్రతీనెల రెండు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది విరివిగా రక్తదానం చేసేవారు. ఇలా సేకరించిన రక్త యూనిట్లను జిల్లాలోని పేద ప్రజల ఆరోగ్య అవసరాల కోసం వినియోగించేవారు. అవార్డును స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తాన్ని సేకరించి ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం అందించినందుకు చేసిన కృషికి గాను గవర్నర్ అవార్డు రావడం గర్వకారణమని, అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, రక్తాన్ని స్వీకరించడంలో తనతో పాటు కృషి చేసిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ నాగరాజుగౌడ్, స్టేట్ ఎంసీ మెంబర్ సంజీవరెడ్డి, ఐఆర్‌సీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులు, జిల్లా ప్రజలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ అవార్డు అందుకోవడంతో జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు గడికోటలో సామూహిక అక్షరాభ్యాసం

దోమకొండ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గడికోటలో ఆదివారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గడికోట ఇన్‌చార్జి బాబ్జి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం సైతం దోమకొండ గడికోటలో నిర్వహించే సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని దోమకొండ మండల కేంద్రంతో పాటుగా పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన వారు 9493143378, 9441957951, 99481 37616 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

సీఎంను కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీలో ప్రధాన కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించాడని ఆయన తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

అన్నదాతలకు అండగా కేంద్ర ప్రభుత్వం : ఎమ్మెల్యే

కామారెడ్డి టౌన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): అన్నదాతలకు అండగా కేంద్ర ప్రభుత్వం నిలుస్తుందని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో గత 11 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలపై ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయగా ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోని నాయకుడు మోదీ అని నిరంతరం దేశ అభివృద్ధికి పాటు పడుతున్న వ్యక్తి అని కొనియాడారు. అన్నదాతలకు అండగా నరేంద్రమోదీ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు నరేంద్రమోదీ సొంతమని అన్నారు. రక్షణ వ్యవస్థ కట్టుదిట్టం చేయడంలో మోదీ ప్రభుత్వం సఫలం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు విపుల్‌జైన్, కడెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన జాతీయ లోక్ అదాలత్



లోక్ అదాలత్‌లో బాధితులకు చెక్కును అందిస్తున్న న్యాయాధికారి

కామారెడ్డి టౌన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కోర్టుతో పాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద కోర్టులలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. కామారెడ్డి కోర్టులో జిల్లా ప్రధాన న్యాయాధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో చీటింగ్ కేసులు, సైబర్ కేసులు, బ్యాంకు ప్రీలిటిగేషన్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు పరిష్కారం చేసుకున్నారని తెలిపారు. 498 కేసులలో మొదట పోలీసులు కేసు ఫైల్ చేయకుండా జాతీయ కోర్టు చెప్పిన విధంగా మొదట వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారని భావిస్తున్నానని అన్నారు. కాగా తాడ్వాయి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగి తల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మరణించిన ఘటనకు సంబంధించి మృతుడి కుటుంబం శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ మధ్యలో నడిచిన కేసు విషయంలో బాధితులు రూ.2కోట్ల పరిహారంకు గాను రూ.1.40 కోట్ల పరిహారం చెల్లించేందుకు అంగీకరించడంతో వారికి ఆ డబ్బులను అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్తి పారదర్శకతతో సిబ్బంది బదిలీలను చేపట్టాం : ఎస్పీ

కామారెడ్డి టౌన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ సబ్ డివిజన్ పరిధిలోని హోంగార్డు నుంచి ఏఎస్సై స్థాయి వరకు బదిలీల ప్రక్రియను వ్యక్తిగతంగా అధికారులతో కౌన్సెలింగ్ ద్వారా, విల్లింగ్ స్టేషన్లు, స్పౌస్ ప్రిఫరెన్స్, సీనియార్టీ, ఆరోగ్య పరిస్థితులు, సేవా రికార్డుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో ముగించినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. పారదర్శక బదిలీలతో పాటు ప్రతీ పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజల మధ్య ఎల్లప్పుడు విజిబుల్ పోలీసుగా ఉండేలా శ్రమించాలని తెలిపారు. నిబంధనలు పాటించకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. కొత్త స్థానాల్లో ప్రతి ఒక్కరూ నూతన ఉత్సాహంతో, న్యాయ సమ్మతంగా, ప్రజల పట్ల బాధ్యతతో విధుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. ఈ బదిలీల్లో 79 మంది హోంగార్డులు, 63 మంది సివిల్, 7 ఎంప్టీసెక్షన్ ఏఆర్ కానిస్టేబుల్స్, 20 మంది సివిల్ హెడ్ కానిస్టేబుల్స్, 23 మంది అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్‌లు అయ్యాయని తెలిపారు.



మహమ్మద్‌నగర్‌లో రాస్తారోకో నిర్వహిస్తున్న కాలనీవాసులు

తాగు నీటి కోసం రాస్తారోకో

మహమ్మద్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బుడగజంగాల కాలనీవాసులు తాగు నీటి కోసం ఖాళీ బిందెలతో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా తాగునీరు లేక నానా అవస్థలు పడుతున్న మా బాధలు పట్టించుకునేవారుకరువయ్యారని మండిపడ్డారు. సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించిన తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తు కనీస సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో అధికారులు విఫలమయ్యారని తెలిపారు.మహిళలు, కాలనీవాసులు నీటికోసం చేస్తున్న రాస్తారోకో విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ శివకుమార్ వాళ్లతో మాట్లాడి సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో వారు రాస్తారోకో విరమించారు.

మంజీరాలో జోరుగా ఇసుక తవ్వకాలు

- అనుమతుల మాటున యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు
- టిప్పర్లు, లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అమ్మకాలు
- స్థానిక అధికార పార్టీ అండదండలతో కొనసాగుతున్న ఇసుక దందా
- ఉమ్మడి జిల్లా పరిధిలో వాగులను కూడా వదిలిపెట్టకుండా ఇసుక అక్రమ తవ్వకాలు



పొతంగల్ వద్ద ఇసుక తవ్వకాలు జరుపుతున్న దృశ్యం

నిజామాబాద్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి):
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అనుమతుల పేరున అక్రమార్కులు యథేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారు. అభివృద్ధి పథకాల మాటున భారీగా తవ్వకాలను చేస్తూ తరలిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని మంజీరా, ఇతర వాగుల్లో భారీ ఎత్తున ఈ తవ్వకాలను చేస్తున్నారు. వర్షాలు జోరుగా పడకపోవడంతో ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అధికార పార్టీ నేతల అండదండలు ఉండటంతో మైనింగ్, రెవెన్యూతో పాటు ఇతర శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్లు, ఇతర అభివృద్ధి పథకాల పేరున అనుమతులు ఇస్తున్నా కొంత మంది సిండికేట్‌గా మారి ఈ తవ్వకాలను చేస్తున్నారు. యంత్రాలను ఉపయోగించి తవ్వకాలు చేస్తూ ఇసుకను రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కొన్ని చోట్ల అధికారులు ఇసుక వాహనాలను సీజ్ చేస్తున్నా అధికార పార్టీ మండల స్థాయి నేతలు జోక్యం చేసుకొని వాటిని వదిలిపెట్టే విధంగా ఒత్తిళ్లు చేయడంతో కొన్నిచోట్ల విడిచి పెడుతున్నారు. ఎక్కడికక్కడ కొంత మంది నేతలు ఇసుకపైనే దృష్టి పెట్టి తవ్వకాలను చేస్తుండటంతో మంజీరా వెంట ఎక్కువ మొత్తంలో ఇసుక తరలిపోతోంది. వర్షాలు లేకపోవడం వరద ఇంకా మొదలు కాకపోవడంతో తవ్వకాలు చేసే వారికి కూడా వాతావరణం అనుకూలిస్తుండటంతో టిప్పర్లు, భారీ వాహనాల ద్వారా వీటిని తరలిస్తున్నారు. మంజీరా, వాగుల పరిధిలో ఈ తవ్వకాలు కొనసాగుతుండటంతో అధికారులు కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది.

ఇసుకకు భారీ డిమాండ్

ఉమ్మడి జిల్లా పరిధిలో ఇసుకకు భారీ డిమాండ్ పెరిగింది. భవనాల నిర్మాణం పెరగడం, అభివృద్ధి పనులు జరుగుతుండటం, కొత్తగా జాతీయ రహదారులతో పాటు జిల్లా రహదారుల నిర్మాణం జరుగుతుండటంతో ఎక్కువ మొత్తంలో ఇసుక అవసరం పడుతోంది. జిల్లాకు ఇతర ప్రాంతాల నుంచి ఇసుకను తీసుకురావడం ఇబ్బందులు తలెత్తుతుండటంతో ఎక్కువ మొత్తంలో మంజీరాపై నజర్ పెడుతున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని మంజీరా నది వెంట భారీగా తవ్వకాలను చేస్తున్నారు. బిచ్కుంద, బీర్కూర్, పొతంగల్, సాలూరా, రెంజల్ మండలాల పరిధిలో ఈ తవ్వకాలను చేస్తున్నారు. మంజీరా వెంట ఇసుక నిల్వలు అధికంగా ఉండటం ప్రతీయేటా వరదలు రావడంతో ఇసుక నిల్వలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నది వెంట బిచ్కుంద, బీర్కూర్ మండలాల పరిధిలో గతంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థకు క్వారీలను కేటాయించారు. ఈ క్వారీల్లో

(మిగతా 4వ పేజీలో)

ఎంపీ సమక్షంలో బీజేపీలో చేరిక



ఎంపీ సమక్షంలో బీజేపీలో చేరిన యువకులు

నవీపేట,జూన్14(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ సమక్షంలో శనివారం పలువురు యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని కోస్లీకి చెందిన సందీప్, నవీపేటకు చెందిన ప్రవీణ్ రాజ్‌లతో పాటు పెద్ద ఎత్తున యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, మండల అధ్యక్షులు సరిన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్ రూరల్, జూన్14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తు్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతాపార్టీ పట్టణ శాఖ కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, పసుపుబోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, లోక భూపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోదీ 11 సంవత్సరాల పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ సందర్భంగా ఇటీవల నూతన కార్యవర్గం నియామకం కాగా వారికి ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ప్రధాన కార్యదర్శులుగా గుగులోత్ తిరుపతినాయక్, ఖాందేష్ ప్రశాంత్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులుగా బాండ్లపల్లి నర్సారెడ్డి, భోజారెడ్డి, పాన్‌శీను, దొండి ప్రకాష్‌లను నియమించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ కంచెట్టి గంగాధర్, జిల్లా అధికార ప్రతినిధులు జెస్సు అనిల్, కలిగోట గంగాధర్, కొత్తూరు గంగాధర్, గంగోని సంతోష్, పట్టణ ఇన్‌చార్జి సందీప్ పాల్గొన్నారు.

బోధన్‌లో ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

బోధన్‌రూరల్,జూన్14(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని శర్బత్ కెనాల్ సమీపంలోని షెడ్డులో ఇలియాజ్ ఖాన్(27) అనే యువకుడు షెడ్డులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● సీనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీదేవి


లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న సివిల్ న్యాయాధికారి శ్రీదేవి

ఆర్మూర్‌టౌన్,జూన్14(ఆంధ్రజ్యోతి): సంవత్సరానికి నాలుగు సార్లు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మం డల న్యాయసేవ అధికార సంఘం ఛైర్‌పర్సన్, సీనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీదేవి అన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అ దాలత్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ క్షణిక ఆవేశంలో ఎన్నో తప్పులు జరుగుతాయని సమయం, డబ్బు వృథాకాకుండా లోక్ అదాలత్ ద్వారా సివిల్ క్రిమినల్ కేసులతో పాటు కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా సబ్‌కోర్టు 6543 కేసులు, పీడీఎం కోర్టు 83 కేసులు, ఏడీఎం కోర్టు 91 కేసులు, సెకండ్ తరగతి కోర్టు 1995 కేసులను పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో అడిషినల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి నెల్లి సరళరాణి, సెకండ్‌క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, న్యాయవాదులు జగన్, రమేష్, కిష్టయ్య, గంగారాం, జీజీరాం, పోశన్న, రాజేశ్వర్, రాములు, అజిత్, రాకేష్, శ్రావణ్, కోర్టు సిబ్బంది, బ్యాంక్ అధికారులు, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.



బోధన్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ దృశ్యం

● రాజీ మార్గమే రాజ మార్గం ● బోధన్‌లో 1794 కేసుల పరిష్కారం

బోధన్‌రూరల్: రాజీ మార్గమే రాజ మార్గమని 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ అన్నారు. శనివారం బోధన్ కోర్టు ప్రాంగణంలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ కోర్టులోని వివిధ విభాగాలలో శనివారం 1794 కేసులు పరిష్కారం అయ్యాయని కోర్టు న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఖజానాలో 60లక్షల 5 వేల 443రూపాయలు ప్రభుత్వ ఖజానాలో కోర్టు ద్వారా జమ అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పులు చేసి శిక్షలు అనుభవిస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ప్రతి ఒక్కరు రాజీ మార్గని ఎంచుకుని రాజ మార్గంలో ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాలూరలో కమ్యూనిటీ కాంటాక్ట్

● 70వాహనాలు సీజ్ : ఏసీపీ శ్రీనివాస్

బోధన్‌రూరల్,జూన్14(ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రంలో సీపీ ఆదేశాల మేరకు బోధన్ ఏసీపీ ఆధ్వర్యంలో కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 70ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని 70ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామన్నారు. అనంతరం గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అద్దె ఇంట్లో ఉన్న వారి ఆధార్ కార్డులను పరిశీలించామన్నారు. అక్రమ కార్యకలాపాలకు, మత్తు పదార్థాల నివారణకు కళ్లెం వేసేందుకే కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మైనర్‌లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, రుద్రూరు సీఐ కృష్ణ, రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డిలతో పాటు పలువురు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న పోలీసులు

పలు కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీల్ కుమార్

ఏర్గట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు బాధిత కుటుంబాలను శనివారం బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ పరామర్శించారు. అందులో భాగంగా నాగేంద్రనగ్‌లో గాండ్ల రమేష్ ఇటీవలె మృతి చెందిగా వారికి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేర లింబాద్రిని, గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన సోమ గంగారెడ్డి గుండె పోటుతో మృతి చెందిగా వారికి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమ దేవ రెడ్డి, మాజీ ఎంపిటీసి గడ్డం లింగారెడ్డి, సామ్‌సన్, దేశబోయిన సంజీవ్, బెజ్జారాం భాను, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం వినాయక్‌నగర్‌లో శనివారం పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించారు. గ్రామానికి చెందిన జక్కుల రాజ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

మెండోర: మండలంలో బుస్సాపూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. కోమన్‌పల్లి రమేష్ కుమారుడు యువన్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య సమచారాన్ని తెలుసుకున్నారు. సోమ రాజన్న అమ్మ నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. సునీల్‌కుమార్ వెంట కాంగ్రెస్ నాయకులు నోముల శ్రీనివాస్, సాయిరెడ్డి, బొజేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ విద్యార్థినికి నీట్‌లో ఉత్తమ ర్యాంక్


ఉత్తమ ర్యాంక్ సాధించిన కృపనక్షత్ర

ఆర్మూర్ టౌన్, జూన్14 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన విద్యార్థిని పవర్ కృప నక్షత్రకు నీట్‌పరీక్షల లో ఉత్తమ ర్యాంక్ లభించింది. శనివారం నీట్‌పరీక్ష ఫలితాలు విడుదల కాగా అంబిక ప్రవీణ్‌పవర్ కూతురు కృపనక్షత్రకు దేశవ్యాప్తంగా 3050 ర్యాంక్ సాధించగా ఓబీసీ కేటగిరిలో 1107 ర్యాంక్‌ను సాధించింది. దీంతో పలువురు విద్యార్థినిని అభినందించారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

కోటగిరి,జూన్14(ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లి, పొతంగల్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామాలలో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. పలు గ్రామాలలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రుద్రూరులో ఉచిత యోగ, ధ్యాన శిబిరం

రుద్రూరు,జూన్14(ఆంధ్రజ్యోతి):అంతర్జాతీయ యోగా దినోత్సవం 21జూన్ సందర్భంగా ఆదివారం రోజున రుద్రూరు మండల కేంద్రంలోని యోగ భవనంలో ఉచిత యోగ, ధ్యాన శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పతంజలి యోగ సోషల్ మీడియా అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ మహజన్, యోగ సమితి అధ్యక్షులు కేవీ మోహన్, బాలరాజు, పురుషోత్తం, పుట్టి ప్రకాష్,జ్యోతిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 15నుంచి 21వరకు ఏడురోజులు ఉచితయోగ, ధ్యాన శిబిరాన్ని ప్రతి రోజు ఉదయం 5:15 నుంచి 6:30 వరకు నిర్వహిస్తారన్నారు. ఈ ఏడు రోజుల శిక్షణ కార్యక్రమంలో యోగ, ధ్యానం దైనందిన జీవితంలో ఎదురయ్యే రోగాలను ఏ విధంగా తొలగించుకోవచ్చునో యోగద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు.

కేజ్‌వీల్ ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

బోధన్‌రూరల్,జూన్14(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని సంగెం గ్రామంలో కేజీ వీల్ ట్రాక్టర్ ఢీకొని నాయకం ఎర్ర సాయిలు(48)అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ వీల్స్ ట్రాక్టర్‌ను అజాగ్రత్తగా నడుపుతూ సూర శ్రీనివాస్ అనే వ్యక్తి ఎర్ర సాయిలుకు టక్కర్ ఇవ్వగా అతని కాళ్ల, తలపై నుండి ట్రాక్టర్ దమ్ము చక్రాలు ఎక్కిపోవడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని బోధన్ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు.

బ్రిడ్జిపై నుంచి గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్య


అల్లూరి లింగారెడ్డి మృతదేహం

నందిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నందిపేట మండలంలోని ఉమ్మెడ శివారులో ఉన్న గోదావరి నది బ్రిడ్జిపై నుంచి బాద్గుణ గ్రామానికి చెందిన అల్లూరి లింగారెడ్డి (55) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ఎం.చిరంజీవి తెలిపారు. శనివారం ఉదయం శవం లేలడంతో గజ ఈతగాళ్ళతో లింగారెడ్డి శవాన్ని బయటకు తీయించారు. మృతునికి కొడుకు, కూతురు ఉన్నారని, ఇటీవల కొడుకు భార్య (కోడలు) అనారోగ్యంతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లింగారెడ్డి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో పశువు మృతి

వేల్పూర్, జూన్14 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో దోబీఘాట్ సమీపంలోని మర్రి చెట్టుకు ఎదురుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ వైరుకు తగిలి ఒక పశువు మృతిచెందింది. స్థానిక గ్రామానికి చెందిన సాకలిబండి రాము కు చెందిన ఏడుసంవత్సరాల పశువు విద్యుత్ షాక్‌తో మరణించింది. ఈ విషయాన్ని రాము వేల్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు


కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న నాయకులు

నవీపేట,జూన్14(ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన వినయ్ కృష్ణారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మానికేశ్వర్ రావు, మనోహర్ రావులు ఉన్నారు.

ముత్యాల సునీల్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మోర్తాడ్‌లో అర్గుల రమేష్‌ను అభినందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్‌ను శనివారం మండలంలోని తాళ్ళరాంపూర్, నాగేంద్రనగర్ కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. తాళ్ళరాంపూర్‌లో ఎస్సీ బీసి కమ్యూనిటీ హాల్‌నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ ద్వారా 10లక్షలు, నాగేంద్రనగర్‌లో నాగేంద్రుని ఆలయ ప్రహరీ, సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ ద్వారా 15 లక్షలు మంజూరు ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా సునీల్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు సోమ దేవ రెడ్డి, సామ్‌సన్, దేశబోయిన సంజీవ్, నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరం : ఎస్సై

భీమ్‌గల్, జూన్14 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని ఎస్సై మహేష్ తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మనిషి మానసిక స్థితి దెబ్బతిని మతిస్థిమితం కోల్పోవడం, చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబసంబంధాలు చెడిపోతాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అజయ్ పవర్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



భీమ్‌గల్‌లో మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి


పోలీసులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్14(ఆంధ్రజ్యోతి): చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వాటి అమలుకు కృషి చేయాలని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ అన్నారు. శనివారం బోధన్ పట్టణ పోలీస్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రధాన వీధుల గుండా సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, వాటి అమలుకు కృషి చేయాలని సీఐ ప్రజలకు తెలిపారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పోలీస్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నియమ, నిబంధనలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. మైనర్‌లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఆయన వెంట పట్టణ ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేస్తున్న నాయకులు

భీమ్‌గల్, జూన్14 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రానికి చెందిన పలువురు బాధితులకు మండల కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందిన బాధితులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్ ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించారు. అట్టి చెక్కులను శనివారం బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెజె నర్సయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు పర్స అనంత్‌రావు, వీడీసీ ఛైర్మన్ నీలం రవి, నాయకులు దావుద్, షాదుల్లా, అంజుం, సతీష్, మహేష్ శ్రీను, కిరణ్, రెహమన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణ్ గ్రామానికి చెందిన గుజ్జరి జగదీష్గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయ పడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. శనివారం మృతుడి భార్య సునీత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవులు నరేష్‌గౌడ్ రూ.60 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ

ఆర్మూర్ రూరల్, జూన్14 (ఆంధ్రజ్యోతి): రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్మూర్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని జిరాయత్ నగర్ విద్య హైస్కూల్ ఆవరణలో అవ్వకు బువ్వ కార్యక్రమంలో భాగంగా 47 మంది పేద వృద్ధులకు 5 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాందేష్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విద్య ప్రవీన్ పవార్, ఉపాధ్యక్షులు విద్యగోపికృష్ణ పట్వారి, ఎస్.జీ. శ్రీకాంత్, కోశాధికారి గోలి శ్రీదర్, డాక్టర్ గంగాధర్, ఖాందేష్ సత్యం, పట్వారి తులసి, మీర శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కలిసిన పీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్

మోర్తాడ్, జూన్14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమితులైన స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కను శనివారం పీసీసీ అధికార ప్రతినిధి, కామారెడ్డి జిల్లా పీసీసీ పరిశీలకులు బాన వేణుగోపాల్‌యాదవ్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సీతక్క ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అభివృద్ధి దశలో ప్రయాణిస్తుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.

రామన్నపేట్‌లో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌ల పంపిణీ

వేల్పూర్, జూన్14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామన్నపేట్ గ్రామంలో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టిన స్కూల్ యూనిఫామ్‌లను విద్యార్థులకు శనివారం అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్‌లను విద్యార్థులకు ఐకేపీకి చెందిన డ్వాక్ర మహిళలు స్వయంగా కుట్టిన డ్రెస్సులను విద్యార్థులకు అందజేశామని ఏపీఎం మాణిక్యం తెలిపారు. కార్యక్రమంలో సీసీ ప్రకాష్, మహిళ సమైక్య సీఏలు, మండల మహిళ అధ్యక్షులు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విడిసి సభ్యులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

రామారెడ్డి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణ సమితి ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు దోమల శ్రీధర్, శిక్షణ సమితి అధ్యక్షులు ఎల్లగొండ సంతు నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షులు దోమల శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పద్మశాలి విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణ సమితి ఆధ్వర్యంలో నోటుబుక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా పదోతరగతిలో మొదటి, రెండోర్యాంకు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణ సమితి ఆధ్వర్యంలో వెండి మెడల్స్‌ను కూడా అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుప్పని రవి, శిక్షణ సమితి అధ్యక్షుడు ఎల్లగొండ సంతు, కార్యదర్శి మాదాసి శ్రీనివాస్, సంఘ ఉపాధ్యక్షులు కాముని కృష్ణ, కోశాధికారి భూపతి శ్రీనివాస్, ఆడిటర్ దుర్గాప్రసాద్, సభ్యులు అల్లం మధు, చుక్క పురం గణేష్, సంఘసభ్యులు బత్తిని గంగరాజు, సిరిపురం రాజేందర్, యూత్ అధ్యక్షుడు భూపతి నాగరాజ్, దొడ్ల స్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

తొలి దశలోనే కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

వేల్పూర్, జూన్14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో మొక్కజొన్న విత్తనం వేసిన 20 నుంచి 25 రోజుల వ్యవధిలో ఉన్న పంటకు కాండం తొలుచు పురుగు ఆవరించిందని దాని తొలిదశలోనే ఆ పురుగుల నివారణ చర్యలు చేపట్టాలని ఎంఏవో శృతి రైతులకు సూచించారు. కాండం తొలుచు పురుగు మొక్కజొన్న ఆకు అడుగుభాగంలో గుడ్లను పెడుతుందని ఈ దశలోనే ఉన్నప్పుడు వేపనూనే 1500 పీపీఎం ఎకరానికి ఒక లీటర్ చొప్పున పిచికారి వేసుకుంటే గుడ్లు చనిపోతాయన్నారు. దీంతో తొలిదశలోనే కాండం తొలుచు పురుగును నివారణ చేసుకోగల్గుతామని ఈ విషయాన్ని రైతులు గమనించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

మోర్తాడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అర్గుల రమేష్

మోర్తాడ్, జూన్14 (ఆంధ్రజ్యోతి): మోర్తాడ్ పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అర్గుల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రజాభవనంలో ఆయనను కాంగ్రెస్ నాయకులు అభినం దిస్తు సన్మానించారు. అనంతరం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆదేశాలతో మోర్తాడ్‌లో ఐదుగురు సభ్యులు గల కమిటీని ఏర్పాటు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, మోర్తాడ్ పట్టణ అధ్యక్షుడు పుప్పాల అశోక్ ఆధ్వర్యంలో శనివారం ఐదుగురు కమిటీసభ్యులను ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా తెడ్డు గురువయ్య, గిర్మాజి గంగాధర్, ప్రవీణ్, నజీర్, మహిపాల్, తక్కురి కిషన్‌లను సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరు మోర్తాడ్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో గోపి, వై. శ్రీనివాస్, మోత్కు భూమన్న, సీహెచ్ గంగారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

నాగిరెడ్డిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా శనివారం జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం, లారీ కంటైనర్ ఢీకొనగా దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శెట్పల్లి సంగా రెడ్డి గ్రామానికి చెందిన ఒడ్డే చిన్న గాలయ్య, తన భార్య సిద్ధవ్వతో కలిసి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై మం డల కేంద్రంలో వెళుతుండగా మెదక్ వైపు నుంచి ఎల్లారెడ్డి వైపు వెళుతున్న మహారాష్ట్రకు చెందిన కంటైనర్ లారీ మం డల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం, కంటైనర్ ఢీకొన్నా యి. ఈ ప్రమాదంలో టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రులను వెంటనే 108 వాహనంలో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎలాంటి ఫిర్యాదు తమకు అందలేదని ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేస్తామన్నారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్టు



చోరీ కేసులో నిందితుడిని రిమాండ్‌కు పంపుతున్న ఎస్ఐ మహేష్

ఎల్లారెడ్డి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): చోరీ కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివ రాల ప్రకారం ఈనెల 11న ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఓ కిరాణా షాప్ గోదాంలో షటర్ తాళాలు పగలగొట్టి లోపల ఉన్న కిరాణం వస్తువులను దొంగతనం చేసిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న పోలీసులు శని వారం ఉదయం వాహనాల తనిఖీ సమయంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నం చేయగా అతనిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా కిరాణం షాపులో దొంగతనం చేసినట్లు నిందితుడు రాజు ఒప్పుకోవడంతో రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

మెండోర, జూన్14 (ఆంధ్రజ్యోతి): గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని వేల్పూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి కోరారు. శనివారం మండలంలోని పోచంపాడ్, బుస్సాపూర్ నెహ్రూనగర్, సోన్‌పేట్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిం చారు. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా కొత్తింటి ముత్యంరెడ్డి మాట్లాడుతూ ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. మల్లికార్జున ఖర్గే సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, మీనాక్షి నటరాజన్ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నేడు సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మండల గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగు తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుసంతోష్, మోహన్, శ్రీనివాస్, లింగన్న, రమేష్, చందు, ఇమ్రాన్, సాయిరెడ్డి, బోజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నందిపేట సబ్ డివిజనల్ విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు

ఎం అశోక్	ఏడీఈ, నందిపేట	- 87124 85696
విజయ్ కుమార్	ఏఏవో, నందిపేట	- 87124 85695
తోట రవి	ఏఏఈ, నందిపేట	- 87124 85660
ఆర్ రవి కిరణ్	సబ్ ఇంజనీర్	- 87124 85675
జి లింగా ప్రసాద్	సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్	- 87124 85677
ఆర్ గంగాధర్	లైన్ ఇన్స్‌పెక్టర్	- 87124 85668
సీహెచ్ లింబాద్రి	లైన్‌మెన్ ఐలాపూర్	- 87124 85659
కె విజయ కృష్ణ	లైన్‌మెన్ బాద్గుణ	- 87124 85663
డి కాంతయ్య	లైన్‌మెన్ వెల్మల్	- 87124 85674
కాజా మొయినోద్దిన్	లైన్‌మెన్ నందిపేట	- 87124 85669
కె రమేష్	లైన్‌మెన్ ఖుద్వాన్‌పూర్	- 87124 85665
బి మోహన్	లైన్‌మెన్ ఆంధ్రనగర్	- 87124 85661
మురళీధర్	అసిస్టెంట్ లైన్‌మెన్, కొండూర్	- 87124 85672

● (నందిపేట, ఆంధ్రజ్యోతి)

హోరాహోరీగా జిల్లా క్రికెట్ ప్రాబబుల్స్ పోటీలు


క్రికెట్ ఆడుతున్న దృశ్యం

సుభాష్‌నగర్, జూన్ 14 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్రస్థాయి జట్టు ఎంపిక కోసం జిల్లాలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు మైదానంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. మొదటి పోటీలలో గ్రీన్ వర్సెస్ ఎల్లో జట్టు పోటీ పడగా గ్రీన్ మొదట బ్యాటింగ్ చేసి 255 పరుగులు చేసింది. గ్రీన్ జట్టులో షహ జాన్ 53 పరుగులు చేశాడు. ఎల్లో జట్టు 100 పరుగుల తేడాతో ఓడిపోయింది. రెండవ మ్యాచ్‌లో బ్లాక్ వర్సెస్ బ్లూ పోటీ పడి బ్లాక్ జట్టు బ్యాటింగ్ చేసి 130 పరుగులు చేసింది. బ్లూ జట్టు 105 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇందులో నవీన్ 5వికెట్లు తీసుకొని జట్టు విజ యంలో కీలక పాత్ర పోషించాడు.


రామారెడ్డి గంగమ్మ వాగు బ్రిడ్జి పనులు మధ్యలో నిలిచిపోవడంతో అదనపు రోడ్డు ఏర్పాటు చేసిన రోడ్డుపై లారీ బోల్తా పడిన దృశ్యం (ఫైల్)


రోడ్డుపై పెద్ద వాహనాలను తీసుకువెళుతున్న దృశ్యం

'ఆంధ్రజ్యోతి' ఫోకస్


కింద రోడ్డు నుంచి వరద నీరు వెళుతున్న దృశ్యం

గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యమెందుకో..?!

● రామారెడ్డి మండల కేంద్రంలో గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలి
● త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరిన ప్రజలు

రామారెడ్డి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో గంగమ్మ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తికానందున రాకపోగలరని మండల ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రానికి బ్రిడ్జి వారధిగా ఉన్నందున 20 గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జిపై నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం రావడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వర్షాకాలంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, వేంటనే బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా చేపట్టి అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పట్టించుకోని వెంటనే స్పందించి బ్రిడ్జి పనులను పూర్తి చేయించాలని కోరారు. ఈ రహదారి గుండా శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ కాలభైరవ స్వామి ఆలయాలకు వేల మంది భక్తులు వస్తారని, ప్రజలను రైతులను దృష్టిలో పెట్టుకొని పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం భీంగల్, దర్పల్లి, సిరికొండ, డిచ్‌పల్లి, తదితర మండలాల ప్రజలకు ఈ బ్రిడ్జి గుండా హైదరాబాద్‌కు వెళ్తారని ప్రజలు ఆరోపిస్తున్నారు. డీఏవో సంతోషి అధికారి లేకపోవడంతో ఈఈ ఆదేశాల మేరకు ఇంకో అధికారికి వినతి అందజేశారు. గత ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించారు. మొదటి నుంచి ఇంతవరకు బిల్లులు రాకపోవడంతో విధులు నిర్వహించి మధ్యలో కాంట్రాక్టర్ నిరసన వ్యక్తం చేస్తూనే నిరసిస్తూ ఒక్కసారిగా వదిలి వెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ప్రత్యేక దృష్టి పెట్టి బ్రిడ్జి పనులను వెంటనే నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.


చేలకు వెళ్లేందుకు బ్రిడ్జిపై నుంచి నిచ్చెన సహాయంతో కిందకు దిగుతున్న రైతులు (ఫైల్)

యాంత్రీకరణ వైపు మొగ్గు చూపుతున్న రైతులు

● తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పసుపు విత్తనాలు విత్తేందుకు పని పూర్తి
● ఎకరానికి రూ.4వేల కిరాయి

డొంకేశ్వర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం సీజన్ సంబంధించిన విత్తనాలు విత్తడం డొంకేశ్వర్ మండల వ్యాప్తంగా పనులు ప్రారంభమయ్యాయి. తల్లి పంటగా పేర్కొని పసుపు విత్తనాలను రైతులు విత్తుతున్నారు. ట్రాక్టర్ యంత్రంతో పసుపు విత్తనాలు విత్తడం సలభంగా ఉందని రైతులు అంటున్నారు. సాధారణంగా పసుపు పంట ను అరకలతో బోయవేసి విత్తుతారు. కాని వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రావడంతో రైతులు మొత్తం యంత్రాలను వినియోగిస్తున్నారు. ట్రాక్టర్ యంత్రం సహాయంతో పసుపు విత్తనాలు విత్తితే తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పని పూర్తవుతుందని రైతులు అంటు న్నారు. గతంలో అరకతో రోజంతా ఎకరం భూమిలో పసుపు విత్తనాలు విత్తితే వారు ప్రస్తుతం రెండు గంట ల్లో ఎకరం పసుపు విత్తనాలను విత్తుతున్నారు. అందుకోసం ఎకరానికి 4000 కిరాయి తీసుకుంటున్నారు. ఇందులో ట్రాక్టర్ విత్తనాలు వేసే యంత్రం నలుగురు కూలీలు వస్తారు. దాంట్లో చక్రం ఉంటుంది. చక్రంలో పసుపు విత్తన కొమ్ములను ట్రాక్టర్ వెనకాల కూర్చున్న వారు పసుపు కొమ్ములను వేస్తూ ఉండాలి. ఎకరానికి 21


ట్రాక్టర్ సాయంతో పసుపు విత్తనం వేస్తున్న రైతులు

సంచిల విత్తనం పడుతుంది. పసుపు దిగుబడి బాగా వస్తుందని రైతులు అంటున్నారు. అరకతో కూడా అదే స్థాయిలో ఖర్చు అవుతున్నప్పటికీ సమయం ఆదా అవుతుందని ట్రాక్టర్ యంత్రంతో ఒక్కరోజు ట్రాక్టర్ యంత్రం 5 నుంచి 6 ఎకరాల విస్తీర్ణంతో విత్తనాలు విత్త వచ్చునని రైతులు అంటున్నారు.

కొన్ని చోట్ల ఎద్దులతో విత్తనాలు వేస్తారు..

పసుపు పంట విత్తడం కోసం ఇతర ప్రాంతాల నుంచి ఎద్దులను అద్దెకు తీసుకువచ్చి విత్తనాలను వేస్తారు. ప్రస్తుత కాలంలో రైతులు అరకలతో అంతగా విత్తనాలను విత్తడం లేదు. తక్కువ కాలంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తనాలు విత్తే అవకాశం ఉండటంతో రైతులు ట్రాక్టర్ వైపే ముగ్గు చూపుతున్నారు. అకకతో ఎకరం భూమిలో పసుపు వేసేందుకు ఒక రోజు పడుతుంది. ట్రాక్టర్ యంత్రంతో పసుపు వేయడం రెండు గంటల్లో పూర్తవుతుంది.

తక్కువ సమయంలో ఎక్కువ పని అవుతుంది ..

బార్ల వంశీరెడ్డి, రైతు, డొంకేశ్వర్



ట్రాక్టర్ యంత్రంతో పసుపు విత్తనం వేయడం ద్వారా తక్కువ టైంలో ఎక్కువ విస్తీర్ణంలో పని పూర్తవుతుంది. ఎకరం పసుపును రెండు గంటల్లో విత్తకోవచ్చు. శ్రమ కూడా తక్కువగానే ఉంటుంది. ఎకరానికి 4వేల రూపాయలు ఖర్చు అవుతుంది.

కోప్తా చట్టాన్ని రద్దు చేసి కార్మికుల చట్టాలను అమలు చేయాలి

● టీయూసీఐ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నాయకుడు అర్వింద్



లక్కోరలో టీయూసీఐ మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

వేల్పూర్, జూన్14 (ఆంధ్రజ్యోతి): కోప్తా చట్టాన్ని రద్దు చేసి బీడీ, వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల చట్టాలను అమలు చేయాలని టీయుసీఐ జిల్లా నాయకులు అర్వింద్ అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఈనెల 21, 22 వ తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో జరుగనున్న టీయుసీఐ రాష్ట్ర ప్రథమ మహా సభలను వియజవంతం చేయాలని పిలుపునిచ్చి వేల్పూర్ మడల లక్కోర గ్రామంలో పీకేపీపీ బీడీ సెంటర్ ముందు శనివారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాటం సాధించుకున్న 44 చట్టాలలో 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేసిందన్నారు. ఉన్న 29 చట్టాలను 4 లేబర్‌కోర్టుగా విభజించి ఆదాని అంబానిల ఫ్యాక్టరీలకు వివిధ కంపెనీల యజమానులకు అనుకూలంగా చేస్తు కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలను చేయడం సరైంది కాదన్నారు. ఎనిమిది గంటల పనిదినం పోరాటం చేసి సాధించుకుంటే ఈ రోజు నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం పదిగంటల నుంచి 12 గంటలకు పని పెంచడం సరైంది కాదన్నారు. బీడీ కార్మికులకు నెలకు 25 రోజులు పని కల్పించాలని రోజుకు వెయ్యి బీడీలు పని ఇవ్వాలని బీడీలకు సరిపడినంత తునికాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో జరుగనున్న మహసభకు కార్మికులు, కర్షకులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ ప్యాకర్స్, కార్మికులు గంగాధర్, లింబాద్రి, అనువర్, పద్మ, హేమలత, సాయన్న, రాజేందర్, ఆనంద్, కావేరి, జ్యోతి, మానిష, మురళి, రమేష్, స్రవంతి, జగదీష్, హన్మాండ్లు, బుచ్చిర, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలు కురిసినా ప్రాజెక్టులోకి రాని నీరు

● ఏడూరి ప్రాజెక్టు నిండితేనే కౌలాస్‌లోకి నీటి చేరిక


కొద్దిపాటి నీళ్లతో దర్శనమిస్తున్న కౌలాస్ నాలా ప్రాజెక్టు


వర్షాలు కురిసిన నిండని కౌలాస్ నాలా ప్రాజెక్టు

జుక్కల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇటీవల 20 రోజుల పాటు భారీ వర్షాలు కురి సినప్పటికీ కౌలాస్ నాలా ప్రాజెక్టులో వర్షపు నీరు చేరలేదు. కౌలాస్ నాలా ప్రాజెక్టు నీటి సామర్థ్యం 1,237 టీఎంసీ ఉండగా ప్రస్తుతం నీటి నిల్వ 0.580 టీఎంసీ నీరు ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో వర్షాలు కురిస్తే ఏడూరి ప్రాజెక్టు నుంచి అక్కడి ప్రాజెక్టు అధికారులు ఏడూరు ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే కౌలాస్ నాలా ప్రాజెక్టుకు నీరు చేరుతుందని చేరుతుందని ప్రాజెక్టు ఏఈ రవి తెలిపారు. కౌలాస్ నాలా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటి నిలువలు ఉంటే ప్రాజెక్టు ఆయకట్టు భాగం 10 గ్రామాల రైతులు పుష్కలంగా పంటలు పండిస్తారు. అకాల వర్షాలు కర్ణాటక రాష్ట్రంలో లేకపోవడంతో కౌలాస్‌నాలా ప్రాజెక్టుకు నీరు రావడం లేదని అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు కురిసినా కౌలాస్ నాలా ప్రాజెక్టులోకి చుక్క నీరు చేరదు.. ఎందుకంటే తెలంగాణ, కర్ణాటక సరి హద్దులో కౌలాస్ నాలా ప్రాజెక్టు వాగుపై నిర్మించారు. ప్రాజెక్టు నిండాలంటే కర్ణాటకలో భారీ వర్షాలు కురవాలని రైతులు పేర్కొంటున్నారు. జుక్కల్, బిచ్కుంద మండలం రైతులకు వరి నాట్లు వేసేం దుకు కౌలాస్ నాలా ప్రాజెక్టు నీరు అవసరం. ప్రాజెక్టు నిండితేనే అధికారులు పంట కాలువలకు నీరు వదిలిపెట్టే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు.

బట్టాపూర్‌లో బురదమయంగా రోడ్డు

● పట్టించుకోని అధికారులు
● రోగాల బారిన పడుతున్న స్థానికులు

ఏర్గట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బట్టాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ రోడ్డు వర్షపు నీరుతో నిండి చెరువును తలపిస్తోంది. చిన్న పాటి వర్షానికే రోడ్డుపై మొత్తం నీరు నిలవడంతో స్థానికులు అందోళన చెందుతున్నారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షానికే నిరు మొత్తం చేరి బురదమయంగా మారి దోమలు విపరీతంగా పెరిగి రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. పది రోజు లుగా రోడ్డుపై నీరు అలాగే ఉన్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.


రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

ఘనంగా వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి , జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొర్లికొండ గ్రామంలో శనివారం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునుంచే భక్తులు కొండపైకి చేరుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకిని కొండపై చుట్టు ప్రదక్షణ చేయించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంజీవ్‌గౌడ్, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న భక్తులు

నిరుపయోగంగా స్లాటర్ హౌస్

● సంవత్సరాలుగా వృథాగా మారిన స్లాటర్ హౌస్, మాంసం దుకాణాల గదులు
● వినియోగంలోకి తేవాలని కోరుతున్న గ్రామస్థులు ● పట్టించుకోని పంచాయతీ అధికారులు

నాగిరెడ్డిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గోపాల్ పేట్‌లో లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన స్లాటర్ హౌస్ సంవత్సరాలుగా నిరూపయోగంగా ఉంది. స్లాటర్ హౌస్, మేక మాంసం విక్రయ దుకాణాల కోసం నూతనంగా నిర్మించిన గదుల నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా వీటిని సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు వినియోగంలోకి తీసుకురావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్లాటర్ హౌస్, దుకాణాల గదుల నిర్మాణం కోసం సుమారు ఆరు లక్షల రూపాయలు వరకు వెచ్చించి వీటిని ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్నా వాటిని వినియోగంలోకి తేక వృథాగా వదిలేయడం పట్ల స్థానికులు అధికారుల తీరు పట్ల మండిపడుతున్నారు. మండల కేంద్రంలో మేక మాంసం విక్రయ దుకాణదారులు తమ ఇళ్ల వద్ద మేకలను, గొర్రెలను కోస్తూ తమ ఇళ్ల వద్దనే దుకాణాలు ఏర్పాటు చేసుకొని మాంసాన్ని విక్రయిస్తున్నారు. దీంతో కటికే బజారులోని మురికి కాలువ ద్వారా మురికి నీరంతా మురికి కాలువల్లో నిలిచి పోయి ఆ ప్రాంతం దుర్గంధ మయమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురికి కాలువలో మురికి నీరు నిల్వ ఉండడంతో దోమలు అధికమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రజల అవస్థలను తొల గించడానికి మండల కేంద్రంలో స్లాటర్ హౌస్‌ను నిర్మించాలని మేక మాంసం దుకాణాలను కటికె బజార్ నుంచి మార్చాలని గతంలోనే గ్రామ పంచాయతీ అధికారులు నిర్ణయించారు. దీంతో గత ఆరు సంవత్సరాల క్రితం అప్పటి నాగిరెడ్డిపేట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం సుమారు ఒక లక్ష 90 వేల రూపాయలు వెచ్చించి స్లాటర్ హౌస్ ఏర్పా టు కోసం రెండు గదులను నిర్మించారు. అయితే స్లాటర్ హౌస్‌కు కావలసిన అన్ని సౌకర్యాలు లేకపోవడంతో, గదులు సరిపోకపోవడంతో స్లాటర్ హౌస్ ఏర్పాటు విషయం ముందుకు సాగలేదు. దీంతో నాగి రెడ్డిపేట గ్రామపంచాయతీ నుంచి విడిపోయి గోపాల్ పేట్ ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు కావడంతో గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్‌గా ఎంపి కైన వంజరి సునీత అర్థాంతరంగా నిలిచిపోయిన స్లాటర్ హౌస్ నిర్మాణం పనులను, అదనంగా గదులను నిర్మింపజేయాలని ఆమే స్లాటర్ హౌస్ ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకు న్నారు. గ్రామ పంచాయతీ నిధుల ద్వారా సుమారు నాలుగు లక్షల 20 వేల రూపాయలు వెచ్చించి మేకలు, గొర్రెలు కోయ టానికి స్లాటర్ హౌస్ షెడ్‌ను, అదనంగా మరో మూడు నూతన గదుల ను నిర్మింపజేసి నీటి వసతితో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించి సిద్ధం చేశారు. స్లాటర్ హౌస్ కోసం కావాల్సిన అన్ని వసతులు ఏర్పాటు చేశారు. మేక మాంసం విక్రయ దారులు తమ మాంసం దుకా ణాలను కటికే బజార్ నుంచి తొలగించి స్లాటర్ హౌస్‌లోకి మార్చాలని గ్రామ పంచా యతీ అధికారులు మాంసం విక్రయ దుకాణదారులకు ఎన్ని సార్లు ఆదే శించినా ప్రయోజనం కలుగలేదు. మేక మాంసం దుకాణదారులు తమ మాంసం దుకాణాలను స్లాటర్ హౌస్‌లోకి మార్చేందుకు వారు ఏ మాత్రం ముందుకు రావడం లేదు. దీంతో గ్రామ పంచాయతీ అధికారులు మేక మాంసం దుకాణాలను స్లాటర్ హౌస్ గదుల్లోకి మార్చాలని దుకాణ దారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చినా ప్రయోజనం కలగలేదు. మాంసం విక్రయదారులు ఏమాత్రం స్పందించలేదని తమ దుకాణాలను కటికే బజార్ నుంచి తొలగించడం లేదని స్థానికుల అనిపిస్తున్నారు. స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మాణాలు పూర్తి చేసి సంవత్సరాలు గడుస్తున్నా మేక మాంసం దుకాణాలను స్లాటర్ హౌస్‌లోకి మార్చడంలో గ్రామ పంచాయతీ అధికారులు విఫలమవుతున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకొని మాంసం దుకాణాలను కటిక బజారు నుంచి స్లాటర్ హౌస్ లోకి మార్చాలని, సంవత్సరాలుగా వృధాగా ఉన్న స్లాటర్ హౌస్‌ను వినియోగం లోకి తేవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. వృథా గా ఉన్న స్లాటర్ హౌస్ విషయమై గోపాల్ పేట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రిష్ణయ్యను ఆంధ్రజ్యోతి ప్రశ్నించగా తగు చర్యలు తీసుకోని స్లాటర్ హౌస్‌ను విని యోగంలోకి తెస్తామన్నారు.


మేకలు కోసేందుకు ఏర్పాటు చేసిన స్లాటర్ హౌస్ షెడ్


వృథాగా ఉన్న మేక మాంసం దుకాణాల కోసం నిర్మించిన గదులు

మంజీరాలో జోరుగా ఇసుక తవ్వకాలు

(మొదటి పేజీ తరువాయి)

భారీగా తవ్వకాలను చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ క్వారీలను నిలిపివేశారు. పొతంగల్, సాలూరా మండలాల పరిధిలో కూడా ఈ మధ్యనే క్వారీలకు అనుమతులను ఇచ్చారు. ఇంకా ఇసుక తవ్వకాలను మొదలు పెట్టలేదు. గతంలో మంజీరా నది పరివాహక ప్రాంతంలో వరదలతో ఇసుక మేటలు వేసిన రైతుల భూముల్లో కూడా తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు. ఈ అనుమతుల మాటున నదిలో ఎక్కువగా తవ్వకాలు చేస్తున్నారని పలు ఫిర్యాదులు అందడంతో వాటిని రద్దు చేశారు. గడిచిన సంవత్సరం కాలంగా అభివృద్ధి పనులకు తప్ప క్వారీలకు అనుమతులు ఇవ్వడం లేదు.

అనుమతుల పేరిట తవ్వకాలు

అనుమతుల మాటునే మంజీరా నది వెంట ఎక్కువగా తవ్వకాలను చేస్తున్నారు. అధికారులు ఇచ్చే వేబిల్లు ఆధారంగా ఎక్కువ మొత్తంలో ఇసుకను తవ్వి తరలిస్తున్నారు. అభివృద్ధి పనులకు ఇసుక తవ్వకాలను కూలీల ద్వారా చేపట్టాలి. కూలీలు దొరకడం లేదని ఎక్కువగా ప్రొక్లెయిన్, ఇతర యంత్రాల ద్వారా తవ్వకాలను చేస్తూ లారీలను నింపుతున్నారు. వాటి ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. టన్నుకు రూ.1800ల నుంచి రూ.2వేల వరకు వసూలు చేస్తూ ఇసుకను అడిగిన వారికి చేరవేస్తున్నారు. వాహనం ద్వారా 20 టన్నుల ఇసుకను తరలించి రూ.40వేల వరకు విక్రయిస్తున్నారు. బిచ్కుంద, బీర్కూర్, పొతంగల్, సాలూరా మండలాల పరిధిలో కొంత మంది నేతలు సహకరిస్తుండటంతో ఈ రవాణా ఎక్కువగా జరుగుతోంది. మంజీరా వెంట ప్రతీయేటా ఈ తవ్వకాలు కొనసాగుతున్నాయి. వరద వచ్చిన సమయంలో మినహా మిగతా సమయంలో ఇసుక తవ్వకాలను ఎక్కువగా చేస్తున్నారు. వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. డిమాండ్ లేని సమయంలో ఆయా గ్రామాల పరిధిలో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలించి డంప్‌లో ఇసుకను నిలువ చేస్తున్నారు.

అధికార పార్టీ నేతల అండతో..

బిచ్కుంద, బీర్కూర్, పొతంగల్, సాలూరా మండలాల పరిధిలోని అధికార పార్టీకి చెందిన కొంత మంది నేతలు ఈ దందాను కొనసాగిస్తుండగా వీరికి అధికార ఘనం కూడా సహకరిస్తోంది. పైనుంచి నేతల ద్వారా ఒత్తిళ్లు పెంచడం వల్ల ఇసుక తవ్వకాలు ఆగడం లేదు. ఎక్కడైనా అధికారులు వాహనాలు సీజ్ చేస్తే వెంటనే ఈ నేతలు విడిచిపెట్టే విధంగా ఒత్తిళ్లు పెంచుతున్నారు. ఈ మంజీరా వెంట అధికార పార్టీలోనే వర్గాలుగా ఉన్న నేతలు సహకరించడం వల్ల ఎవరికి వారే ఒత్తిళ్లు పెంచుతూ తవ్వకాలు చేస్తున్నారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌తో పాటు ఇతర సంస్థలు మంజీరా వెంట ఇసుక తవ్వకాలు నిబంధనలకు మించి జరుగుతున్నాయని వాటిని ఆపాలని గతంలోనే ఆదేశాలను ఇచ్చారు. జాతీయ హైడ్రాలోజి సంస్థకు చెందిన సైంటిస్టులు కూడా మంజీరా వెంట సర్వే నిర్వహించారు. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు ఎంత మేరకు తగ్గుతున్నాయో అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కూడా నివేదికను అందించారు. ఇప్పటికీ చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ మంజీరా నది అక్రమ ఇసుక రవాణాకు అడ్డాగా మారగా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లోకి ఈ ఇసుక రవాణా అవుతుంది. ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు కూడా ఇసుకను తరలిస్తున్నారు. కీలకమైన నేతలు సహకరించడం వల్ల ఈ రవాణా కొనసాగుతోంది.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగానే ఇసుకను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. ఇతర అభివృద్ధి పనులకు మాత్రం వేబిల్లు ప్రకారం అనుమతులు ఇస్తున్నారు. ఇసుక తవ్వకాలు చేస్తున్నా మంజీరా నదిలో పర్యవేక్షణ లేకపోవడం కూడా అక్రమ తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఈ నది వెంటనే కాకుండా ఉమ్మడి జిల్లా పరిధిలోని వాగులను కూడా వదిలిపెట్టడం లేదు. పెద్దవాగు, కప్పలవాగు, పూలాంగ్, కుడెళ్లి, పాల్వంచ వాగుతో పాటు ఇతర వాగుల్లో భారీగా ఇసుక తవ్వకాలను చేస్తున్నారు. ఈ వాగుల వెంట కూడా కొన్నిచోట్ల అనుమతులు ఇస్తున్నా మరికొన్ని చోట్ల ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు చేస్తున్నారు. స్థానిక నేతలు అండదండలు ఉండటం వల్ల ఈ తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో జరిగే ఇసుక తవ్వకాలపై గతంలోనే విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, నిఘా వర్గాల అధికారులు పలు నివేదికలు ప్రభుత్వానికి పంపించారు. అయినా ఫలితం మాత్రం లేదు. కొన్నిచోట్ల కొంత మంది అధికారులను బదిలీ చేసినా ఇప్పటికీ తవ్వకాలు కొనసాగుతునే ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ఇసుక తవ్వకాలపై స్పందించేందుకు మాత్రం అధికారులు ముందుకు రావడం లేదు. స్థానిక అవసరాలకు మాత్రమే ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నామని వారు వివరిస్తున్నారు. అధికారులు దృష్టిపెడితే ఇసుకక్రమ రవాణా ఉమ్మడి జిల్లాలో ఆగే అవకాశం ఉంది.

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన నాయకులు



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

బాన్సువాడటౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శనివారం బాన్సువాడ మండలంలోని పులిగుండు తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశప్రధాని నరేంద్ర మోడీ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్, సాయిబాబా, నాగరాజ్ , మోహన్ , ఉషానాయక్, సురేష్, దత్తు, రాజు తదితరులున్నారు.

విఠలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



భైరాపూర్‌లో విఠలేశ్వర స్వామికి బంగారు గొలుసు వేస్తున్న దృశ్యం

బీర్కూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం భైరాపూర్ గ్రామంలోని రుక్మిణి విఠలేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా హైదరాబాద్‌కు చెందిన పూజిత, కోలేశ్వరరావు దంపతులు స్వామి వారికి 80 వేల రూపాయల విలువైన 8 గ్రాముల బంగారు గొలుసును అందజేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జూమ్ మీటింగ్ ద్వారా పథకాలపై ఆరా

మాచారెడ్డి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సభ్యులు ట్రైనింగ్ ఇన్‌చార్జి సచిన్రాయ్‌తో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ గణేష్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచిన్రాయ్ గణేష్‌ను ప్రభుత్వ పాలన తీరు కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర, దేశంలో జరుగుతున్న పాలన పరిస్థితులు, జరగబోయే విధానం, జల్‌జంగల్ జమీన్ గురించి, నిధులు నియామకాలు, పీశా చట్టం, ఆదివాసీ గిరిజన సంక్షేమంపై జూమ్ మీటింగ్‌లో చర్చించి పూర్తి వివరాలను తీసుకున్నారు. ఈ మీటింగ్ 30నిముషాల పాటు జరిగిందని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

భిక్కనూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ఆసుపత్రికి వెళ్తున్న ఇద్దరిని అతివేగంగా కారు ఢీకొనడంతో తీవ్రగాయాలైన సంఘటన భిక్కనూరు మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే భిక్కనూరు గ్రామానికి చెందిన రవి, అశోక్ బైక్‌పై స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చూపించుకోవడానికి వెళ్తుండగా బస్టాండ్ వైపు నుండి పోలీసుస్టేషన్ వైపు అతివేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి కుటుంబసభ్యులు 108వాహనంలో తరలించారు. కాగా బైక్‌ను ఢీకొని కారును ఆపకుండా పరారవుతుండగా స్థానికులు వెంబడించి దోమకొండ వద్ద కారును పట్టుకున్నారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

రాజీమార్గమే రాజమార్గం

● బాన్సువాడ న్యాయాధికారి కుమారి టీఎస్పీ భార్గవి



బాన్సువాడలో లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

బాన్సువాడటౌన్ , జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కక్షిదారులు పంతాలతో కేసులు వేసుకుని నష్టపోతారని, రాజీమార్గమే రాజమార్గమని బాన్సువాడ న్యాయాధికారి కుమారి టీఎస్పీ భార్గవి అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవడంతో ఇద్దరు గెలిచినవారవుతారని, అందరూ కూడా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఏజీపీ లక్ష్మీనారాయణ మూర్తి , సీనియర్ న్యాయవాదులు రమాకాంత్‌రావు, రూరల్ సీఐ రాజేశ్, కోర్టు, పోలీస్, బ్యాంక్ సిబ్బంది తదితరులున్నారు.

బిచ్కుంద :క్షణికావేశంతో కన్నా ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవాలని బిచ్కుంద జూనియర్ సివిల్ న్యాయాధికారి వినిల్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కోర్టులో లోక్‌అదాలత్ నిర్వహించారు. ఇందులో 273 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. కేసులు పెట్టుకుని కోర్టుకు వచ్చే వాటిల్లో చాలావరకు సున్నితంగా పరిష్కరించుకునేవి, పంతానికి పోయి క్షణికావేశాలతో కోర్టు చుట్టు తిరుగుతున్నవే ఉన్నాయన్నారు. సహనంతో మెదిలి సమస్యలు తలెత్తకుండా ప్రతిఒక్కరూ నడుచుకున్న రోజున కోర్టు, పోలీసుస్టేషన్ల చుట్టు తిరగాల్సిన అవసరం ఏర్పడదని న్యాయమూర్తి సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ప్రకాష్‌పటేల్, లక్ష్మణరావు, మల్లేశం, విఠల్‌రావు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : రాజీమార్గమే రాజమార్గమని, క్షణికావేశంతో దాడులకు పాల్పడి కేసులతో కోర్టు చుట్టూ తిరిగి సమయం వృథా చేసుకోవద్దని ఎల్లారెడ్డి కోర్టు న్యాయాధికారి సుష్మ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఇందులో సివిల్ తగాదాలు ఒకటి, క్రిమినల్ కేసులు 28, నేరం ఒప్పు కున్నవి మూడు, ఎక్సైజ్ ఏడు, పీటీ కేసులు 258, బ్యాంకు తగాదాలు 16, చెక్ బౌన్స్ ఒకటి, సైబర్‌నేరాలు 8, కేసులు పరిష్కరించినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా న్యాయాధికారి సుష్మ మాట్లాడుతూ ప్రజలు చిన్నపాటి గొడవలతో పోలీస్ స్టేషన్ కోర్టు చుట్టూ తిరిగి సమయం వృథా చేసుకోవద్దని స్థానికంగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పండరి, సాయిప్రకాష్ దేశ్‌పాండే, సతీష్, సాయిబాబా, డీఎస్పీ శ్రీనివాస్‌రావు, సీఐ రవీందర్‌నాయక్, ఎస్సైలు మహేష్, మల్లారెడ్డి, వెంకట్‌రావు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బిచ్కుందలో లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం



ఎల్లారెడ్డి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

రక్తదానం - ప్రాణదానం



దోమకొండలో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

దోమకొండ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ దోమకొండ చైర్మన్ బుర్రిరవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. అన్నిదానాల కన్నా రక్తదానం గొప్పదన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పున్న లక్ష్మణ్, కంది వినోద్, చెన్నుగారి నర్సింలు, పాలకుర్తి శేఖర్, బత్తిని సిద్దరాములు, ఆవదూత సహదేవ్, కడారి రమేష్, గాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి : మాచారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు అందజేశారు. అనంతరం గజ్యానాయక్ తండా చౌరస్తా వద్ద వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో 300లమంది భోజనాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ చింతల బుచ్చిరెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు రాజమౌళిగుప్త, నాయకులు మల్లేష్, శ్రీనివాస్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద : రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారంటే ఒకరి ప్రాణాలు కాపాడడమేనని రెడ్‌క్రాస్ సొసైటీ కమిటీ చైర్మన్ కొలవార్ శివకుమార్ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి రక్తదాతల దినోత్సవం సందర్భంగా పలుమార్లు రక్తదానం ఇచ్చి అందరికి ఆదర్శంగా నిలిచిన వారిని రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు సన్మానించారు. చైర్మన్ మాట్లాడుతూ రక్తదానం ఇవ్వడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉన్నవారికి ఉపయోగపడి ఎంతో ప్రాణాలను కాపాడిన వారు అవుతారని తెలిపారు. నలుగురికి ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో హన్మాగౌడ్, నర్సింలు, బస్వ రాజ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడటౌన్ : రక్తదాతలు కండి ప్రాణదాతలుగా నిలవండి అంటూ బాన్సువాడ ఏరియా ఆస్పత్రి ఆర్ఎంఓ సుజాత యువకులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఆస్పత్రిలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు ఆమె శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన మరొకరి ప్రాణం కాపాడవచ్చన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బ్లడ్ బ్యాంక్ పీఆర్వో ఆనంద్, ల్యాబ్‌టెక్నీషియన్ శ్రీనివాస్, రాఘవేందర్, సూర్యకాంత్, శ్రీనివాస్ యువకులు తదితరులున్నారు.



గజ్యానాయక్ తండాలో అన్నదానం చేస్తున్న దృశ్యం



రక్తదానం చేస్తున్న యువకుడు

'స్థానిక' పోరుపై ఉత్కంఠ

(1వ పేజీ తరువాయి)

ప్రభుత్వం సిద్ధమవుతుందని క్షేత్రస్థాయిలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉండాలంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిస్తోంది. అయితే పంచాయతీ ఎన్నికలు ముందు నిర్వహిస్తారా లేక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలా అనేది స్పష్టత రాలేదు. ఎన్నికలు నిర్వహిస్తే పార్టీ శ్రేణుల్లో నూతన నోత్సాహం నెలకొని ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావాలనుకునే వారికి అవకాశం కల్పించినట్లు అవుతుందని అధికార పార్టీ భావిస్తోంది.

సమగ్ర సమాచారం సిద్ధం

గతంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమగ్ర నిర్వహణతో జాబితాను సిద్ధం చేశారు. ఓటర్లకు అందుబాటులో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. గులాబీ, తెలుపు బ్యాలెట్ పత్రాలు సైతం సిద్ధం చేసుకున్నారు. జిల్లాలోని 535 గ్రామ పంచాయతీల పరిధిలో 4,686 వార్డుల్లో కలిపి మొత్తం 6,36,362 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషుల ఓట్లు 3,06,560 ఉండగా మహిళలవి 3,29,787 ఓట్లు, 15 మంది ఇతరుల ఓట్లు ఉన్నాయి. మొత్తం పోలింగ్ కేంద్రాలు 4,705 ఉండగా గ్రామాల్లో 650 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. 200ల మంది ఓటర్లు ఉండే పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్, ఒక పోలింగ్ అధికారిని నియమించారు. 201 నుంచి 400 మంది ఓటర్లు ఉండే చోట ఒక ప్రిసైడింగ్, ఇద్దరు పోలింగ్ అధికారులు ఉండనున్నారు. 401-650 మంది ఓటర్లు ఉన్న దగ్గర ఒక ప్రిసైడింగ్, ముగ్గురు పోలింగ్ అధికారులు విధులు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ ప్రక్రియ అంతా మూడు నెలల క్రితమే పూర్తి చేశారు. అదేవిధంగా 25 జడ్పీటీసీ, 237 ఎంపీటీసీ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు తుది ఓటరు జాబితాను గతంలోనే అధికార యంత్రాంగం ప్రకటించింది. జిల్లాలో మొత్తం జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 6,53,130 ఓట్లు ఉన్నాయి. ఇందులో మహిళలవి 3,38,941 ఓట్లు ఉండగా పురుషులవి 3,14,173 ఓట్లు ఉన్నాయి. ఇతరులవి 16 ఓట్లు ఉన్నాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓటర్లలో మహిళలే అధికంగా ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓట్లు 24,768 ఓట్లు ఉన్నాయి. వీటితో పాటు పోలింగ్ కేంద్రాలను సైతం గుర్తించారు. మొత్తం పోలింగ్ కేంద్రాలు 1,286 ఉన్నాయి. ఇలా ఓటరు జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ తరగతులు సైతం ఇది వరకే పూర్తి చేశారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : సీఐ



గ్రంథాలయాన్ని సందర్శించిన సీఐ, ఎస్ఐలను సన్మానిస్తున్న చైర్మన్

కామారెడ్డిటౌన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని భిక్కనూరు సీఐ సంపత్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులతో, జిల్లా చైర్మన్ మద్దిచం చంద్రకాంత్‌రెడ్డితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో అనేక చరిత్ర పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నిత్యం గ్రంథాలయానికి వచ్చి చదువుకోవడం వల్ల జ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. గ్రంథాలయ అభి వృద్ధికి ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తు పిల్లలకు కావాల్సిన పుస్తకాలను అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ అంజనేయులు, కాంగ్రెస్ నాయకుడు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో బంజపల్లి తండా యువకుడి ప్రతిభ



అజ్మీర

మాచారెడ్డి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండలంలోని బంజపల్లి తండాకు చెందిన అజ్మీర అశుతోష్‌కు నీట్ ఫలితాల్లో ఆలిండియా ఎస్టీకోటాలో 32వ ర్యాంకు సాధించాడు. జనరల్ కేటగిరిలో 5వేల ర్యాంకు సాధించాడు. అశుతోష్ తల్లిదండ్రులు శాంతి- లింగవ ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరు ప్రస్తుతం కామారెడ్డిలో స్థిరపడగా అశుతోష్ మంచి ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు, బంజపల్లి తండా ప్రజలు అభినందనలు తెలిపారు.

బిచ్కుంద : మండల కేంద్రానికి చెందిన రచ్చ శృతిక ఓబీసీ కేటగిరలో 927 ర్యాంకు సాధించారు. బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన రచ్చ చైతన్య-శివకాంత్‌ల సంతానమైన శృతిక శ్రీ చైతన్య కళాశాలలో విద్యాభ్యాసం చేస్తూ నీట్ పరీక్షకు హాజరుకాగా జాతీయ స్థాయిలో 2620 ర్యాంకు సాధించారు. శృతిక 586 మార్కులు సాధించి మంచి ర్యాంకును కైవసం చేసుకున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ



మాజీ ఎమ్మెల్యేను పరామర్శిస్తున్న నాయకులు

దోమకొండ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్దన్ నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురై యశోద ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. విషయం తెలుసుకున్న దోమకొండ మండల బీఆర్ఎస్ నాయకులు శనివారం హైదారాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యేను తన నివాసంలో పరామర్శించి యోగక్షేమాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో దోమకొండ పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి కిషన్‌రెడ్డి, మాజీఎంపీటీసీ కడారి రమేష్, ఆశంశెట్టి పోచయ్య, బోరెడ్డి నాగరాజు, మండల యూత్ అధ్యక్షుడు పాలకుర్తి శేఖర్, పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, కానుగంటి నాగరాజు, గంగాధర్, అశోక్, విజయ్ పాల్గొన్నారు.

భిక్కనూరు : ఇటీవల అస్వస్థతకు గురై యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి అయిన కామారెడ్డి మాజీఎమ్మెల్యే గంపగోవర్దన్‌ను భిక్కనూరు బీఆర్ఎస్ నాయకులు శనివారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని కాసేపు ముచ్చడించారు.మాజీ వైస్ఎంపీపీ యాదగిరి, పార్టీ నాయకులు మల్లారెడ్డి, జీవన్‌రెడ్డి, శ్రీనివాస్, సుల్తాన, శ్రీనివాస్‌గౌడ్, తోగరి మురళి, సిద్దాగౌడ్, అబ్బా బాలకిషన్, భూమయ్య, సాయాగౌడ్, రాములు, నర్సింలు, శివరాములు, భూమయ్య, కామిండ్ల సత్యం, దేవయ్య, భాగ్య పాల్గొన్నారు.

రామారెడ్డి ప్రభుత్వాసుపత్రి తనిఖీ



పీహెచ్‌సీ వద్ద కామారెడ్డి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో, వైద్య సిబ్బంది

రామారెడ్డి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభు కిరణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గతంలో చేసిన పనులను వాటి నాణ్యతను పెండింగ్‌లో ఉన్న పనులను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సమయపాలన పాటించాలని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సురేష్ సూపర్‌వైజర్ వేణు, ఫార్మాసిస్టు, ల్యాబ్‌టెక్నీషియన్, సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కొండాపూర్‌లో కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న దృశ్యం

లింగంపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆదివారం కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఒక్కొక్కరికి రూ.లక్షా 16వేల చెక్కులను అందజేశారు. మండలంలోని భవాని పేట, కొండాపూర్, బాణాపూర్, భాయంపల్లి, బోనాల్ గ్రామాలకు చెందిన మొత్తం 23మంది లబ్ధిదారులకు రూ23 లక్షల2668లను చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేదలందరికీ ఇందరమ్మ ఇండ్లు అందించేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీక్, నాయకులు ఎల్లమయ్య, దశరథ్, నాగేష్, సాయిరాం, ప్రసాద్‌గౌడ్, కిరణ్‌లతో పాటు నాయకులున్నారు.

పోలీసుల అదుపులో గంజాయి నిందితులు!

రామారెడ్డి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పోలీసులు అదుపులో పలువురు గంజాయి నిందితులు ఉన్నట్లు తెలిసింది. మండలంలోని అన్నారం, బట్టు, గోకుల్ తండాల్లోని కొందరు యువకులు గంజాయి తరలిస్తుండగా కామారెడ్డి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయమై రామారెడ్డి ఎస్సై రాజారాంను శుక్రవారం వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - కరాటే కిడ్
ప్రియా 70 - భైరవం
ప్రియా 35 - తొలిప్రేమ

బాన్సువాడ

మహేశ్వరి - థగ్ లైఫ్
వెంకటేశ్వర - శ్రీశ్రీశ్రీరాజావారు

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	180	220	240
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

